# ఎవరు సంతోషంగా ఉంటారు?

ఒక రోజు ఒక కాకి హంసను చూసి, "ఆ హంస ఎంత అందంగా ఉందో! దానికి తెల్లటి ఈకలు ఉన్నాయి. కానీ నేనేమో నల్లగా ఉంటాను" అని అనుకుంది.

ఆ కాకి తన ఆలోచలను హంసతో చెప్పింది.అప్పుడు ఆ హంస కాకితో-"నాకంటే కూడా చిలుక చాలా అందంగా ఉంటుంది, దానికి రెండు రంగులు ఉంటాయి. నాకు ఒక రంగు మాత్రమే ఉంటుంది" అని అన్నది.

తర్వాత ఆ కాకి చిలుక దగ్గరికి వెళ్లి తన గురించి చెప్పగా, చిలుక కాకితో –"నాకంటే నెమలి చాలా రంగులతో ఇంకా అందంగా ఉంటుంది" అని అన్నది.

ఆ కాకి తన ఆలోచలను నెమలికి చెప్పగా, ఆ నెమలి కాకితో-"నా ప్రియ నేస్తమా, ఈ భూమి మీద ఉన్న పక్షులలో నీవే అందరికంటే అదృష్టమైన పక్షివి. నిన్ను ఎవరు, ఎప్పుడు కూడా బంధిచరు. నేను ఇంత అందంగా ఉన్నా కాబట్టే నన్ను ఈ పంజరంలో బంధించారు. నీవు ఎక్కడికైనా వెళ్ళవచ్చు" అని అన్నది.

ఆ మాటలు విన్న కాకి తన తెలివి తక్కువ తనానికి సిగ్గుపడి, తనను ఇలా సృష్టించిన దేవునికి కృతజ్ఞతలు తెలిపింది.

## కథలోని నీతి:-

మన జీవితాన్ని ఎప్పుడు కూడా ఇతరులతో పోల్చుకోవద్దు.మనకు ఉన్న దానితో మనం సంతోషంగా బ్రతకాలి.

www.msbadi.com

LIVEWORKSHEETS